## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె లక్ష్మణ్

రిట్ పిటిషన్ నెం.12422/2021

**ఉత్తర్వు:**

హైదరాబాద్ లోని చాంద్రాయణగుట్ట పోలీసు స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న క్రైమ్.నెంబరు.175/2021లోని బాలుడైన పిటిషనర్ ముందస్తు – అరెస్టు కాకుండా ప్రతివాదులు ముందస్తు బెయిల్ మీద విడుదల చేయకపోవడం చట్టవిరుద్దము మరియు బాలల న్యాయ(బాలల పోషణ, రక్షణ) చట్టం 2015 లోని సెక్షన్ 12 కి వ్యతిరేకము కాబట్టి ప్రతివాదుల చర్యలు చట్ట విరుద్ధమని ప్రకటించాల్సిందిగా అభ్యర్థిస్తూ ఈ రిట్ పిటిషన్ దాఖలుచేశారు.

2. పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది మిస్టర్ యం.ఎ.ముజీబ్ మరియు ప్రతివాదులు – రాష్ట్రం తరపున సహాయక ప్రభుత్వ న్యాయవాది వాదనలను వినిపించారు.

3. ఇక్కడ పిటిషనర్ క్రైమ్ నెం.175/2021 లో ఏకైక నిందితుడు.

ఇందులోని పిటిషనర్ పైన భారతీయ శిక్షా స్మృతి (ఐపిసి)సెక్షన్ 354 మరియు ప్రొటెక్షన్ ఒఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫేన్సెస్ యాక్ట్,2012 అందులో భాగమైన సెక్షన్ 8 క్రింద నేరాలు ఆరోపించబడ్డాయి.

4. ఫిర్యాదుననుసరించి, పిటిషనర్ పైన పేర్కొనబడిన ఆరోపణలు ఈ విధముగా ఉన్నాయి. 2021 అక్టోబర్ 4న రాత్రి సుమారు *8.15గంటల* సమయములో డిఫాక్టో ఫిర్యాది కిరాణా సరుకులు కొనేందుకు బయటికి వెళ్లినప్పుడు పిటిషనర్ ఆమె ఇంట్లోకి ప్రవేశించి ఆమె కూతురి గుహ్యాంగాలు తాకుతూ ఆమె కుర్తీ(వదులు రవికె) చింపేశాడు. డిఫాక్టో *ఫిర్యాది* కూతురు తన్ను తాను రక్షించుకునే *క్రమంలో పిటిషనర్*ని దూరంగా నెట్టడంలో అతను ఆమె పైన పిడిగుద్దులు గుద్దినాడు.అయినప్పటికి, ఆమె కూతురు పిటిషనర్ నుండి తప్పించుకొని ఫోన్ ద్వారా ఆ విషయం డిఫాక్టో ఫిర్యాదికి చెప్పింది.

డిఫాక్టో ఫిర్యాది మార్కెట్ నుంచి రాగానే, పిటిషనర్ కొందరు స్నేహితులతో కలసి తన ఇంటి వద్ద నిలబడి ఉండడము గమనించి, ఆమె అతన్ని నిలదీయడంతో అతను ఆమె మెడ పైన , తలమీద,ఛాతీ పైన ఇంకా పొట్టలో పిడిగుద్దులతో కొడుతూ ,ఆమెను అసభ్యంగా తాకసాగాడు .దానితో, ఆమె కేకలు వేయడంతో అతను దురుసుగా ప్రవర్తిస్తూ భయభ్రాంతులకు గురి చూశాడు.

5. సదరు ఫిర్యాదు తేదీ 12.04.2021 న స్వీకరించిన చంద్రాయణ గుట్ట పోలీసు స్టేషన్ లో పైన పేర్కొన్న నేరాలకు సంబంధించి క్రైమ్ నెం.175/2021 కేసు నమోదు చేయబడింది.

6. ఇందులో సుమారు 17 సంవత్సరాల వయసు గల పిటిషనర్ స్వీయ ప్రకటిత జువైనల్ గా భారత నేర శిక్షా స్మృతి (సి ఆర్ పి సి) లోని 438వ సెక్షన్ క్రింద ముందస్తు బెయిల్ కోసం గౌరవనీయ ఒకటో అదనపు మెట్రో పాలిటన్ సెషన్స్ జడ్జి, నాంపల్లి, హైదరాబాద్ ముందు పిటిషన్ దాఖలు చేశాడు. ఈ క్రింది అభ్యంతరాలతో తిరస్కరించబడింది:

"1) ఈ పిటిషన్ భారతీయ నేర శిక్షాస్మృతిలోని 438వ సెక్షన్ క్రింద పిటిషనర్ తరపున విద్యావంతుడైన న్యాయవాది, భారతీయ శిక్షాస్మృతి (ఐ పి సి ) సెక్షన్ 354 ఇంకా పోక్సో యాక్టులోని సెక్షన్ –7, అందులో భాగమైన సెక్షన్ –8 క్రింద చంద్రాయణ గుట్ట పోలీసు స్టేషనులో క్రైమ్ నెంబరు .175/2021గా రిజిస్టరయిన ఆరోపిత నేరాలకు గాను దాఖలు చూశాడు . పిటిషనర్ 17 సంవత్సరాల వయసున్న నిందితుడు మైనర్ కావడంతో, అతని తల్లి ఆమె కొడుకు తరపున ప్రతినిధ్యం వహిస్తుంది.

2) ఈ పిటిషనుతో జత పరిచిన గతంలో జారీ చేసిన పాత తీర్పు కాపీలో వివరించిన ప్రకారం సి.ఆర్.పి సి లో ముందస్తు బెయిలు మంజూరు చేయడానికి ఎలాంటి నిబంధనలు లేనప్పటికి సముచిత కోర్టుల రిట్ అధికార పరిధిలో హైకోర్టుకు ముందస్తు బెయిలు మంజూరు చేసే అధికారం ఉంది.

తిప్పి పంపడమైనది, సంతకం/7/75"

7. సదరు అభ్యంతరాలకు ప్రస్తావిస్తూ పిటిషనర్ తరపున గౌరవనీయ న్యాయవాది మిస్టర్

యం.ఏ.ముజీబ్ వాదనలు చేస్తూ జె జె యాక్ట్, 2015 ముందస్తు బెయిల్ విషయంలో ఏమీ వివరించనందున పిటిషన్ విచారించదగినదని సమర్పించారు. తన వాదన బలపరచడానికి కిషన్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హర్యానా (సిఆర్ఆర్-725-2019 (ఓ&ఏం) తేది.08-01-2020లోని ఉత్తర్వులను జతపరిచాడు.

8.మరొక వైపు, మిస్టర్ యస్. రామోహన్ రావు, హోం శాఖకు ప్రాతినిధ్యం వహించే విద్యావంతుడైన సహాయక ప్రభుత్వ న్యాయవాది, తనకు అందిన సూచనల ఆధారంగా, ముందస్తు బెయిల్ మంజూరు చేసే నిబంధన ఏదీ జె జె యాక్టు 2015 లో లేదని అందువలన ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషనర్ జువెనైల్ దాఖలు చేసిన ప్రస్తుత రిట్ పిటిషనుకు విచారణార్హాత లేదని విన్నవించాడు.విద్యావంతుడైన సహాయక ప్రభుత్వ న్యాయవాది ననుసరించి జువెనైల్ కు యధావిధిగా బెయిల్ మంజూరు చేయడానికి జె జె యాక్ట్ 2015 లోని నిబంధనలు ఎంతో సరళమైనవి. అందువల్ల పిటిషనర్ జె జె యాక్ట్ 2015 నిబంధనల్లోని సెక్షన్ 12ను వినియోగించుకోవాల్సి ఉంది.అలా చేయడానికి బదులు, పిటిషనర్ ముందస్తు బెయిల్ కోసం ప్రస్తుత పిటిషన్ దాఖలు చేశాడు. అందువల్ల, అది నిర్వహించదగినది కాదు.

9. పైన పేర్కొన్న ప్రత్యర్థి సమర్పణల దృష్ట్యా ఈ కోర్టు ముందు పరిగణలోనికి తీసుకొనే ప్రశ్న జువెనైల్ ముందస్తు బెయిలు అభ్యర్థించవచ్చా, అదీ రిట్ పిటిషన్ ద్వారా ?

10. పైన ఉదహరించిన విషయం నిర్ణయించడానికి ప్రత్యేక చట్టం అయిన బాలల న్యాయ(బాలల పోషణ, రక్షణ) చట్టం-2015 యొక్క లక్ష్యాలూ ధ్యేయాలూ పరిశీలించడం అవసరమని ఈ కోర్టు అభిప్రాయం పడింది.బాలలతో వ్యవహరించి తీరు వాళ్ల విచక్షణా జ్ఞానం, గౌరవం మరియు యోగ్యతలతో సరితూగేలా ఉండాలి. అది వారిలో మేధా శక్తితో పాటు క్రియా శీలత పెరిగేలా చేయడంతో పాటు వాళ్ల హక్కులు మరియు సమాజంలోని ఇతరులమౌలిక స్వేచ్చలు గౌరవించేలా చేస్తాయి మరియు అది వారి వారి వయసులను పరిగణనలలోకి తీసుకుని వాళ్లు సామాజికంగా మరియు మానసికంగా అభివృద్ధి చెందడానికి దృఢ పరిచేలా, 2015 చట్టం తీసుకు రావడానికి గల లక్ష్యాలు,కారణాలు.

---

1. సి ఆర్ఆర్ -725-2019(ఓ & ఎం )08.01.2020 న నిర్ణయించింది.

సదరు చట్టం యొక్క తదుపరి లక్ష్యం ,సమగ్రమైన అంశాలు పొందుపరచడం , తిరిగి మరలా శాసన రూపంలో చట్టంతో విభేదించిన నేరారోపణకు గురికాబడ్డ పిల్లలకు సంబంధించి , పోషణ రక్షణ అవసరమైన పిల్లలకు సంబంధించి వారి ప్రాథమిక అవసరాలను తీర్చటం ద్వారా , స్నేహపూరిత వాతావరణంలో వారి సంరక్షణ, అభివృద్ధి, ఆదరణ, సామాజిక పునరేకీకరణల కోసం ఏర్పాటు చేయబడిన ఆచరణలు, ప్రక్రియలు, పద్ధతుల ద్వారా , సంస్థల ద్వారా వారికి సంబంధించిన విషయాలలో వారి ప్రయోజనాల కోసం వారికి పునరావాసం కల్పించటం కోసం అవసరమైన న్యాయ నిర్ణయాలు తీసుకోవడంలోనూ, అందుకై సంస్థలనూ , సంఘాలనూ ఏర్పాటు చేయటంలోనూ , దీనితో సంబంధమున్న ఇతర విషయాలలో వ్యావహరించేందుకు సంబంధించి , అంతేకాకుండా, రాజ్యాంగంలోని 15వ అధికరణంలోని (3) వ క్లాజు కింద , 39వ అధికరణంలోని క్లాజెస్ (ఇ), (ఎఫ్)ల కింద, 45వ మరియు 47వ అధికరణలలోని అంశాల కింద బాలల అవసరాలన్నిటినీ తీర్చి , వారి ప్రాథమిక మానవ హక్కులు సంపూర్ణంగా రక్షించడానికి నిర్ధారించే అధికారాలను బాధ్యతలను ఉంచటమయింది.

భారత ప్రభుత్వం, డిసెంబర్ 11న జరిగిన ఐక్యరాజ్యసమితి రూపొందించిన బాలల హక్కుల ఒడంబడిక ' లోని తీర్మానాన్ని ఆమోదించింది . అన్ని దేశాల్లోనూ, అన్ని పరిస్థితుల్లోనూ పిల్లల పట్ల శ్రద్ధ వహించి , రక్షించాల్సిన బాధ్యతకు సంబంధించి పిల్లలందరికీ వర్తించే సార్వత్రిక ఒప్పందమిది.

(ii) ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న బాలల చట్టం పని తీరుని పున సమీక్ష జరిపినప్పుడు పోషణ లోపం, అజాగ్రత్త లేక నిరాదరణకు గురైన పిల్లల పట్ల మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.

వయోజనులకు లభ్యమయ్యే న్యాయ వ్యవస్థ జువెనైల్ పిల్లలకు వర్తించేందుకు తగినది కాదు అని పరిగణించడం జరిగింది .అంతే కాకుండా దేశమంతటా ఒకే విధమైన జువెనైల్ న్యాయవ్యవస్థ లభ్యం కావల్సిన అవసరముంది , మారుతున్న సమస్త సామాజిక , ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా చట్టం స్పందించేలా . సంక్షేమ కమిటీలు ,స్వచ్ఛంద సంస్థలు అమర్యాదకర వ్యవస్థ పట్ల తక్షణం స్పందించాల్సిన అవసరముంది . అలాంటి పిల్లల పోషణ , సంరక్షణ, ఆరోగ్యం, అభివృద్ధి ఇంకా పునరావాస కల్పన మొదలైన కారణాలను లోతుగా అన్వేషించి తగిన చర్యలు చేపట్టాల్సిన సమయమిది.

(iii)అందువల్ల, సదరు అభిప్రాయం దృష్ట్యా మరియు పున సమీక్షా సమయంలో పోషణ, సంరక్షణ, ఆరోగ్యం, అభివృద్ధి ఇంకా పునరావాస కల్పన విషయాలు సమకూర్చేందుకు, నిరాదరణకు గురైన లేక అపరాధి జువెనైల్ మరియు అపరాధి జువెనైల్స్ మనో వైఖరికి సంబంధించిన విషయాలను కొన్నింటిని నిర్ణయించేందుకు జువెనైల్ జస్టిస్ యాక్ట్ 1986 చట్టం రూపొందించారు.ఆ తరువాత, ఇటీవలి పరిణామాలు మరియు అనేక సదస్సులలో తీసుకున్న నిర్ణయాలను పరిశీలించిన మీదట సదరు మార్పులు చేర్పులకు అనుగుణంగా పాత చట్టం జువెనైల్ జస్టిస్ యాక్ట్ 1986 స్థానంలో జస్టిస్ ( కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ 2000 అనే నూతన చట్టాన్ని తెచ్చారు.తదుపరి పునః సమీక్ష, ఇంకా వివిధ విషయాలను పరిశీలించిన పిమ్మట, పోషణ, రక్షణ ఇంకా అవసరమయిన పునరావాసం చట్టంలో విభేదించిన నేరారోపణకు గురి కాబడ్డ పిల్లలకు సంబంధించి సమగ్రమైన ఏర్పాట్లకై 'కన్ వన్షన్ ఆఫ్ ద రైట్స్ ఆఫ్ ద చిల్డ్రన్' లో నిర్దేశించిన ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని, బాల న్యాయ నిర్వహణకై, ఐక్యరాజ్యసమితి కనీస ప్రమాణాలు, నిబంధనలు 1985 (బీజింగ్ నియమాలు) బాలల స్వేచ్ఛను అణచివేతకు గురిచేయడం నుంచి కాపాడే, ఐక్యరాజ్యసమితి నిబంధనలు (1990) బాలల హక్కుల రక్షణ, దేశాంతరాల్లో పిల్లల దత్తతకు సంబంధించిన విషయమై సహకారం అందిపుచ్చుకునే విషయమై

'హేగ్' లో 1993లో జరిగిన సమ్మేళనంతో పాటు ఇతర అంతర్జాతీయ ఉపకరణాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలించి పునఃసమీక్ష చేయడం జరిగింది.

అందువల్ల చట్టంతో విభేధించిన నేరారోపణకు గురి కాబడ్డ పిల్లలకు సంబంధించి, మరియు పోషణ రక్షణ అవసరమైన బాలలకు కనీస అవసరాలైన పోషణ , సంరక్షణ, ఆరోగ్యం, అభివృద్ధి మరియు పునరావాసం వగైరా సమగ్రమైన అంశాలు పొందుపరుస్తూ , మరలా బాలల న్యాయ (పోషణ-రక్షణ) చట్టాన్ని 2015, 2016 శాసనరూపంలో తీసుకు వచ్చారు.ఆ విధంగా, అది ప్రత్యేక చట్టంగా రూపుదిద్దుకుంది.

2. 11. ఈ సందర్భంలో జె జె యాక్ట్ 2015 వివరించిన సముచిత విషయాలను పేర్కొనడం ఇక్కడ సమంజసం ; ఆ వివరాలు

i) సెక్షన్ 4 ప్రకారం జువెనైల్ సంక్షేమ బోర్డులు ఇంకా ఇతర సభ్యుల నియమకాలు వగైరా ఏర్పాటు చేయాలి.

ii) సెక్షన్ 7 ప్రకారం బోర్డుకు సంబంధించిన విధానంతో పాటు నిర్వహణా సమావేశాలు జరగాలి.

i) iii) సెక్షన్ 8 ప్రకారం బోర్డు అధికారాలు , విధులు,బాధ్యతలను వ్యక్తీకరించారు. అవి ఈ విధంగా ఉన్నాయి :

**" సెక్షన్ -8 బోర్డు అధికారాలు,విధులు, భాధ్యతలు:-**

(1) ఈ చట్టంలో స్పష్టంగా వ్యక్తీకరించిన విషయాలకు సంబంధించిఅమలులో ఉన్న ఏ ఇతర చట్టంలో ఏం చెప్పారు అనే విషయంతోసంబంధం లేకుండా, ఏ జిల్లాలో ఏర్పాటున బోర్డు అయినా, చట్టంతో వ్యతిరేకమైన పిల్లలకు సంబంధించిన న్యాయం విషయంలో, తన ప్రాంతీయ పరిధిలో ఈ చట్టం కింద విచారణలకు ప్రత్యేకించి విశిష్ట అధికారాలను కలిగి ఉంటుంది.

(2) ఈ చట్టం క్రింద లేదా ఈ చట్టం ద్వారా సంక్రమించిన విధుల నిర్వహణకు సంబంధించి తన ముందుకు సెక్షన్ 19 క్రింద గాని లేదా అప్పీలు ద్వారా గాని పున: విచారణ నిమిత్తం లేక ఇతరత్రా వచ్చినప్పుడు సదరు అధికారాలను హైకోర్టు ఇంకా బాలల న్యాయస్థానాలు కూడా నిర్వర్తించవచ్చు.

(3)బోర్డు యొక్క ఇతర విధులు, బాధ్యతలు ఈ క్రింది వాటితో కలసి ఉంటాయి.

(ఎ) విచారణ ప్రక్రియ జరిగే ప్రతి సందర్భంలోనూ పిల్లలు, వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు తెలిపి వారిని పాల్గొనేటట్లు చేయటం.

(బి)పిల్లల్ని అదుపులోకి తీసుకోవటం, విచారణ అనంతర భద్రత, పునరావాస కల్పన తదితర ప్రక్రియలు జరిగే కాలం మొత్తం వారికి గల హక్కులను కాపాడేటట్లు నిర్ధారణ చేయటం.

(సి) న్యాయ సహాయ సంస్థల ద్వారా పిల్లలకు న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా నిర్ధారించుకోవాలి.

(డి) విచారణలో ఉపయోగించే భాషను పిల్లలు అర్థం చేసుకోలేని పరిస్థితుల్లో, అవసరమైనప్పుడల్లా, నిర్దేశించబడిన ఫీజు చెల్లించి ఆ విధమైన అర్హతలు, అనుభవం ఉన్న వ్యాఖ్యాత లేక అనువాదకుడిని బోర్డు ఏర్పాటు చేయాలి.

(ఇ) నేరారోపణ, అందుకు దారి తీసిన పరిస్థితులను నిర్ధారించుకోవడానికి బోర్డు ముందుకు మొదటిసారి కేసును ప్రవేశ పెట్టినపుడు, ఆ కేసు విషయమై సామాజిక పరిశోధన జరిపి 15 రోజులలోగా నివేదిక అందజేయవలసినదిగా పరిశీలనాధికారిని, ఒకవేళ ఆయన అందుబాటులో లేని పక్షంలో, బాలల సంక్షేమాధికారిని గానీ, సామాజిక కార్యకర్తను గానీ ఆదేశించవచ్చు.

(ఎఫ్) నేరారోపణ చేయబడిన పిల్లలకు సంబంధించిన కేసులపై న్యాయ నిర్ణయం చేసి, అంతిమంగా పరిష్కరించే సమయంలో సెక్షన్ 14లో వివరించిన విధంగా విచారణాప్రక్రియను అవలంబించాలి.

(జి) కమిటీకి బదిలీ చేయటం: నేరారోపణ ఎదుర్కొంటున్న పిల్లల విషయాలకు సంబంధించి, ఏదశలోనైనా సదరు పిల్లల పోషణ, సంరక్షణ అవసరమైనట్లు భావిస్తే గనక బోర్డు ఆయా కేసులను కమిటీకి బదిలీ చేయవచ్చు. అదే విధంగా కేసు అవసరాన్ని బట్టి సందర్భానుసారం బోర్డు, కమిటీ రెండూ జోక్యం చేసుకోవాల్సిన అవసరముంది.

(హెచ్) కేసు పరిష్కరించి చివరి ఉత్తర్వులు జారీ చేసే సమయంలో పిల్లల పునరావాసం, వ్యక్తిగత భద్రత సంరక్షించేందుకు ప్రొబేషన్ అధికారిని గాని, జిల్లా బాలల రక్షణ విభాగాన్ని గాని లేదా ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధిని గాని ఆదేశించవచ్చు.

(ఐ) నేరారోపణకు గురి కాబడ్డ పిల్లల రక్షణ భారాన్ని వహించే వ్యక్తి తగిన వ్యక్తిగా ప్రకటించేందుకై విచారణ జరపటం.

(జె) నేరారోపణ చేయబడిన పిల్లలకు అవసరమైన నివాస సదుపాయాలపై కనీసం నెలకొకసారి వాటిని సందర్శించి, తనిఖీ చేసి సేవల సదుపాయాల మెరుగుదల కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి జిల్లా బాలల రక్షణ విభాగానికి,రాష్ట్రప్రభుత్వానికే సిఫార్సులు చేయటం.

(కె) పిల్లల రక్షణ, సంరక్షణ అవసరమున్న ఏ సందర్భంలోనైనా ఈ చట్టం క్రింద గాని, అమలులో ఉన్న

మరేతర చట్టం క్రింద గాని, నేరారోపణలు ఎదుర్కొన్న పిల్లలపై జరిగిన నేరాలపై కమిటీ ఇచ్చే రాతపూర్వక ఫిర్యాదుపై ప్రాథమిక నివేదికను నమోదు చేయవాల్సిందిగా పోలీసులను ఆదేశించటం.

(ఎల్) పోషణ, సంరక్షణ అవసరమున్న ఏ పిల్లలపైనైన జరిగిన నేరాలపై, ఈ చట్టం కింద గాని, అమలులో ఉన్న మరేతర చట్టం కింద గాని, ప్రాథమిక సమాచార నివేదికను నమోదు చేయవల్సినదిగా పోలీసు వారిని ఆదేశించడం.

(ఎం) వయోజనుల కోసం ఉద్దేశించబడిన జైళ్లలో పిల్లలు ఎవరైనా ఉన్నారేమోనని కనిపెట్టేందుకు క్రమం తప్పకుండా తనిఖీ చేసి అటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే పరిశీలనా గృహానికి (అబ్జర్వేషన్ హోమ్) పంపేందుకు తక్షణ చర్యలు తీసుకోవటం.

(ఎన్) నిర్దేశించిన ఏ ఇతర కార్యవిధి ఆయినా.

(iv)సెక్షన్-10 చట్ట వ్యతిరేక నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పిల్లలను అదుపులోకి

తీసుకోవడాన్ని గురించి వివరిస్తుంది. అది ఈ విధంగా ఉంది:

**"10. చట్ట వ్యతిరేక నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పిల్లలను అదుపులోకి తీసుకోవడం**

: - (1)నేరానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పిల్లలను పోలీసులు అదుపులోకి తీసుకున్న

వెంటనే, ఆ పిల్లలకు ప్రత్యేక బాలల సంక్షేమ పోలీసు అధికారి అధీనంలో ఉంచాలి. వారు ఏ మాత్రం

ఆలస్యం చేయకుండా ఇరవై నాలుగు గంటల సమయంలోగా ( 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలను

అదుపులోకి తీసుకున్న స్థలం నుంచి ప్రయాణానికి పట్టే సమయాన్ని తీసివేసి) బోర్డు ముందు ఉంచాలి.

ఐతే ఎట్టి పరిస్థితుల్లోను , నేరారోపణలు ఎదుర్కొంటున్న పిల్లలను పోలీసు లాకపులో కానీ , జైలులో

కానీ ఉంచకూడదు.

(2)రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టంతో పొందిక ఉండే విధంగా నిబంధనలు రూపొందిచాలి.

(i)నేరారోపణ ఎదుర్కొంటున్న పిల్లలెవరైనా ఎలాంటి వ్యక్తుల ద్వారా (రిజిస్టరు అయివున్న ప్రభుత్వేతర స్వచ్ఛంద లేదా సంస్థలతో సహా) బోర్డు ముందుకు ప్రవేశ పెట్టాలనే అంశంపై.

(ii) నేరారోపణ ఎదుర్కొంటున్న ఏ పిల్లలనైనా సరే పరిశీలనా గృహానికి గానీ,రక్షిత గృహానికి గానీ ఏ పద్ధతిలో పంపాలన్న విషయం గురించి.

(v)సెక్షన్ 12. చట్ట వ్యతిరేక నేరారోపణ ఎదుర్కొంటున్న జువెనైల్ కు బెయిలు ఇచ్చే విషయాన్ని వివరిస్తుంది. అది ఈ విధంగా ఉంది.

**12. చట్టంతో విభేదించిన నేరారోపణ ఎదుర్కొంటున్న పిల్లలుగా ఉన్న వ్యక్తులకు బెయిలు**

(1) ఏ వ్యక్తి అయినా బాల్యంలో ఉన్నట్లు కనబడుతూ బెయిలు ఇచ్చేందుకు అవకాశం ఉన్న లేదా బెయిలుకు అవకాశం లేని నేరం చేసినట్లుగా ఆరోపించబడినప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్న బోర్డుముందు ప్రవేశ పెట్టినా కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ 1973 (1974 సం,, 2వ చట్టం)లో గానీ, అప్పటికి అమలులో ఉన్న ఏ చట్టంలో ఏమి ఉందనే దానితో గానీ సంబంధం లేకుండా హామీతో గానీ, హామీ లేకుండా గానీ బెయిలుపై విడుదల చేయటం లేదా ప్రొబేషన్ అధికారి పర్యవేక్షణలో ఉంచటం లేదా ఎవరయినా అర్హులైన వ్యక్తి రక్షణలో ఉంచటం గానీ చేయాలి.

ఐతే ఆ రకంగా విడుదల చేయటం వలన బాల్యంలో ఉన్న ఆ వ్యక్తి తెలిసిన నేరస్థుడితో కలిసే అవకాశం ఉన్నట్లు గానీ , లేదా నైతికంగా గానీ , మానసికంగా గానీ ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నట్లుగా కానీ లేదా ఆ బాల్యంలో ఉన్నఆ వ్యక్తుల విడుదల వల్ల న్యాయానికి ఓటమి కలిగే అవకాశం ఉన్నట్లు గానీ , నమ్మేందుకు హేతుబద్ధ ప్రాతిపదిక ఉన్నట్లయతే ఆ వ్యక్తిని విడుదల చేయకూడదు . ఆ విధంగా బెయిలు నిరాకరించడానికి గల కారణాలకు దారితీసిన పరిస్థితులకు నమోదు చేయాలి.

(2) ఒకవేళ ఆ విధంగా అదుపులోకి తీసుకోబడిన వ్యక్తి పోలీసు స్టేషనులోని ఇన్ చార్జ్ అధికారి చేత సబ్ సెక్షన్ (1) అనుసరించి విడుదల చేయకుండా ఉన్న పక్షంలో వారిని బోర్డు ముందు ప్రవేశ పెట్టే వరకు సదరు అధికారి నిర్ధేశించిన పద్ధతిలో ఒక పరిశీలనా గృహంలో మాత్రమే ఉంచాలి.

(3) అటువంటి వ్యక్తులు బోర్డు చేత సబ్ సెక్షన్ (1)లో చెప్పిన ప్రకారం విడుదలకు నోచుకోకుండా ఉన్నట్లయితే, ఉత్తర్వులో నిర్ధేశించిన విధంగా, వారి గురించి విచారణ జరుగుతున్న కాలంలో అతడిని/ఆమెను ఒక పరిశీలనా గృహానికి కానీ, రక్షిత గృహానికి కానీ పంపుతూ బోర్డు ఉత్తర్వులు జారీ చేయాలి.

(4) నేరారోపణ చేయబడిన వ్యక్తి ఏడు రోజుల లోపల బెయిలు ఉత్తర్వులలో ఇచ్చిన షరతులను నేర వేర్చలేకపోయినట్లయితే, బెయిలు షరతులలో మార్పులు చేసేందుకై ఆ వ్యక్తులను బోర్డు ముందు హాజరు

పరచాలి."

12. పథకానికి సంబంధించిన చట్టం పరిశీలన చేసినప్పుడు ముందస్తు బెయిలు మంజూరు చేయడానికి ఎలాంటి నిబంధనలు లేవు.

13.సెక్షన్లు –437 మరియు 439 సి.ఆర్.పి.సి మరియు జె జె యాక్ట్ 2015లోని సెక్షన్లు 8,10 మరియు 12 పరిశీలించినపుడు విశదపడుతున్న దేమిటంటే జూలెనైల్ కు బెయిలు మంజూరు చేసే అధికారం సెక్షన్ 12(1) క్రింద మరింత సరళమైనది.

ఏ వ్యక్తి అయినా బాల్యంలో ఉన్నట్లు కనబడుతూ బెయిలు ఇచ్చేందుకు అవకాశం ఉన్నా, లేదా బెయిలుకు అవకాశం లేని నేరం చేసినట్లుగా ఆరోపించబడినప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్న బోర్డు ముందు ప్రవేశపెట్టినా కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజరులో గానీ , అప్పటికి అమలులో ఉన్న ఏ చట్టంలో ఏమి ఉందనే దానితో గాని సంబంధం లేకుండా , హామీతో గానీ , హామీ లేకుండా గానీ బెయిలుపై విడుదల చేయడం లేదా ప్రొబేషన్ అధికారి పర్యవేక్షణలో ఉంచడం లేదా ఎవరైనా అర్హులైన వ్యక్తి రక్షణలో ఉంచటం గానీ చేయాలి.ఒకే ఒక్క ప్రాతిపదిక బాల్యంలో ఉన్నట్లు కనబడుతూన్న జువెనైల్ ను విడుదల చేయడానికి నిరాకరించడానికి గల కారణం ఏమిటంటే ఆ రకంగా విడుదల చేయటం వలన ఆ జువెనైల్ ఎవరైనా తెలిసిన నేరస్థునితో కలిసే అవకాశం ఉన్నట్లుగా కానీ , లేదా నైతికంగా కానీ , మానసికంగా కానీ ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉన్నట్లుగా కానీ లేదా ఆ పిల్లల విడుదల వల్ల న్యాయానికి ఓటమి కలిగే అవకాశం ఉన్నట్లయితే, బోర్డు ఆ విధంగా బెయిలు నిరాకరించడానికి గల కారణాలు పేర్కొనాలి . సెక్షన్ 12(1) నిబంధన అనుసరించి ఉన్న సదరు ప్రాతిపదిక ప్రకారం బెయిలు నిరాకరించడానికి గల కారణాలకు దారి తీసిన పరిస్థితులను నమోదు చేయాల్సిన అవసరముంది.అంటే సాధారణంగా జువెనైల్ కు బెయిలు మంజూరు చేయాలని దాని అర్థం .బెయిలు నిరాకరించడమన్నది నిబంధనలో ఉన్నట్లుగా అలా నిరాకరించడానికి దారి తీసిన పరిస్థితులు అరుదైనవి .ఈ ప్రత్యేక నిబంధన సి .ఆర్.పి.సి సెక్షన్ –

439లో లేదు.

14. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే జె జె యాక్ట్ 2015లోని సెక్షన్ -12లో "షల్" అన్నపదం వాడబడింది . అందువల్ల, జె జె యాక్ట్ 2015లోని సెక్షన్ -12 ప్రకారం బెయిలు గురించి పరిశీలించేటప్పుడు యోగ్యతలు లేక నేర స్వభావానికి ఎటువంటి సంబంధమూ లేదు . పైన చెప్పిన విధంగా, సెక్షన్-12 లో ఉపయోగిస్తున్న " షల్ " అన్నపదం చట్టంతో విభేధించిన నేరారోపణ ఎదుర్కొంటున్న జువెనైల్ ను ఆ విధంగా విడుదల చేయటం వలన ఆ జువెనైల్ తెలిసిన నేరస్థునితో కలిసే అవకాశం ఉన్నట్లుగా కానీ , లేదా నైతికంగా కానీ , మానసికంగా కానీ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నట్లుగా కానీ లేదా ఆ జువెనైల్ విడుదల వల్ల న్యాయానికి ఓటమి కలిగే అవకాశం ఉన్నట్లు గానీ , దుష్ప్రభావమూ ఇందుకు నేపథ్యమవుతోందని నమ్మే ందుకు ఎటువంటి ఆధారాలు లేనట్లయితే విడుదల అన్నది, తప్పని సరి.

15. ఇక్కడ గమనించాల్సిన మరో విషయమేమిటంటే చట్టానికి సంబంధించి శాసన పూర్వక పథకంలో సమగ్రమైన ఏర్పాటు కావించబడింది, చట్టంతో విభేదించిన నేరారోపణకు గురికాబడిన పిల్లలను అదుపులోకి తీసుకోబడి విడుదలకు నోచుకోని పక్షంలో వ్యవహరించాల్సిన సమగ్రమైన నిబంధనలు కల్పించబడ్డాయి.సదరు నిబంధనలు జెజె యాక్ట్, 2015లోని సెక్షన్-12, సబ్ సెక్షన్స్ (2) (3) మరియు (4)లో కలిగి ఉన్నాయి. సదరు నిబంధనల ప్రకారం బెయిలు నిరాకరించినప్పుడు, సదరు జువెనైల్ బోర్డు ముందు ప్రవేశపెట్టే వరకూ, సదరు అధికారి నిర్ధేశించిన పద్ధతిలో ఒక పరిశీలనా గృహంలో మాత్రమే ఉంచాలి.ఇంతేకాదు, మరో ఏర్పాటు ఏమిటంటే చట్టంలో విభేదించిన నేరారోపణ చేయబడిన వ్యక్తి ఏడు రోజుల లోపల బెయిలు ఉత్తర్వులలో ఇచ్చిన షరతులను నెరవేర్చలేక పోయినట్లయితే, బెయిలు షరతులలో మార్పులు చేసేందుకై ఆ పిల్లలను బోర్డు ముందు హాజరు పరచాలి.ఈ విధమైన ఒకే రకమైన రెండు నిబంధనలు (పారీ మెటీరియా) సెక్షన్-439 సి.ఆర్.పిసిలో లభ్యం కావు. జువెనైల్ కు బెయిలు

మంజూరైనప్పుడు సదరు వ్యక్తి బెయిలు ఉత్తర్వులలో ఇవ్వబడిన షరతులను నెరవేర్చే పరిస్థితిలో లేని పక్షంలో, అలాంటి పిల్లలను బెయిలు షరతులు సడలించేందుకు బోర్డు ముందు హాజరు పర్చడం సి.ఆర్.పిసి కింద తప్పని సరి కాదు. ఈ నిబంధన బెయిలు నిరాకరించినా లేక బెయిలు మంజూరయిన విషయంలో *గాని సి.ఆర్.పిసి* సెక్షన్ –439 కింద లేనప్పుడు, కానీ బెయిలు ఉత్తర్వులలో ఇచ్చిన షరతులను నెరవేర్చలేకపోయినట్లయితే, జువెనైలుకు జె జె యాక్ట్ 2015 లోని సెక్షన్లు–12 (2), (3) మరియు (4) కింద లభించే చట్టపరమైన హక్కు హరించినట్ల వుతుంది. అందువల్ల ఖచ్చితంగా ఈ కారణం మూలకంగా జె జె యాక్ట్ 2015లోని సెక్షన్–12 ఉపనిబంధన ఉపయోగించిన కారణంగా త్రోసిపుచ్చే స్వభావాన్ని కలిగి ఉంటుంది. అందువల్ల, చట్టంతో విభేదించిన నేరారోపణ ఎందుర్కొంటున్న జువెనైల్ అరెస్టు తరువాత బెయిలు కోసం యాక్ట్ 2015లోని సెక్షన్–12 కింద కలిగివున్న ప్రత్యేక నిబంధన కింద వ్యవహరించాల్సిన అవసరముంది. దాంతో అంతమేర అది సి.ఆర్.పిసి.లోని సెక్షన్–437 లేక సెక్షన్–439 అమలును మినహాయించినట్లవుతుంది.

16. ఇది కూడా గమనించదగ్గదే. జువెనైల్ దరఖాస్తు చేసుకున్న ముందస్తు బెయిలు ఇంక ఎంత మాత్రమూ పరిశీలించదగినది కాదు (రేస్ టె(గ)కె.విగ్నేష్ వర్సెస్ స్టేట్ *రిప్రజెంటెడ్*బై ది ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (2017 ఎస్.సి.సి. **ఆన్ లైన్ మద్రాసు 28442) కేసులో మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ అటువంటి** విషయాన్ని పరిశీలించే సందర్భం ఏర్పడింది.డివిజన్ బెంచ్ వివిధ నిబంధనలను పరిశీలించిన తర్వాత, సి.ఆర్.పిసిలోని సెక్షన్–438 మరియు జె జె యాక్ట్ 2015లోని సెక్షన్–12 లను కలుపుకోవడంతో పాటు వాస్తవంలో ఇంకా సమకూర్చబడ్డ సమస్త రక్షణల ప్రకారం చట్టంతో విభేదించిన నేరారోపణకు గురి కాబడ్డ పిల్లలను పోలీసులు అదుపులోకి తీసుకున్నే సందర్భంలో ఈ విధంగా తీర్మానించింది. చట్టంతో విభేదించిన నేరారోపణ ఎదుర్కొంటున్న పిల్లలను అరెస్టు చేయకూడదు, చట్టంతో విభేదించిన పిల్లలు ముందస్తు బెయిలు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. చట్టంతో

విభేదించిన పిల్లలను అరెస్టు చేయడానికి శాసన సభ ఎంతో జగారూకతతో పోలీసులకు అధికారం ఇవ్వలేదు. సి.ఆర్.పిసిలోని సెక్షన్ –438 కింద ముందస్తు బెయిలు అభ్యర్ధిస్తూ చట్టంతో విభేదించిన పిల్లవాడి ప్రతిపాదనపై చేసిన దరఖాస్తు చట్టబద్ధమైనది కాదు. ఆ విధంగానే చట్టంతో విభేదించిన పిల్లలను విడుదల చేయాల్సిందిగా జువెనైల్ జస్టిస్ బోర్డును ఆదేశిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడానికి లేదు, హైకోర్టుకు గల స్వత స్సిద్ధాధికారులున్న సి.ఆర్.పిసి సెక్షన్–482 తప్ప.

17. **తేజ్ రామ్ నగ్రాచి జువెనైల్** వర్సెస్ స్టేట్ ఆఫ్ ఛత్తీస్ ఘడ్ 3 (2019 సి.ఆర్.ఎల్. ఎల్.జె. 4017) కేసులో ఛత్తీస్ ఘడ్ హైకోర్టు డివిజన్ బెంచి జువెనైల్ బెయిలు దరఖాస్తు చట్టబద్ధతపై వ్యవహరించే సందర్భంలో జువెనైల్ కు బెయిలు మంజూరు చేసే విషయం జె జె యాక్ట్ 2015 లోని సెక్షన్–12 కింద పరిశీలించాలి తప్ప సి.ఆర్.పిసిలోని సెక్షన్స్–437 లేక 439 ప్రకారం కాదు అని తీర్మానించింది.

---

2. 2017 ఎస్.సి. సి ఆన్ లైన్ మాడ్ 28442
3. 2019 సిఆర్ ఎల్ జె 4017

18.షేక్ **వాజిద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఎపి4** (2016 (2) ఏ.ఎల్.టి.(క్రిమినల్) 81 (ఎపి) కేసులో చట్టంతో విభేదించిన పిల్లలను సి.ఆర్.పిసిలోని సెక్షన్స్ –437 మరియు 439 నిబంధనల ననుసరించి బెయిలు మీద విడుదల చేయవచ్చా అన్న విషయం పరిశీలనార్ధం వచ్చినప్పుడు జువెనైల్ జె జె యాక్ట్ 2015లోని సెక్షన్–12 కింద రక్షణ పొందాలి కాని సి.ఆర్.పిసి.లోని సెక్షన్స్–437 మరియు 439 కింద కాదు అని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది.

19. **కిషన్ కుమార్** (సి.ఆర్.ఆర్–725–2019 (ఓ&ఎం నిర్ణయించినది తేది. 08–01–2020) కేసులో చండీఘర్ లోని పంజాబ్– హర్యానా హైకోర్టు జువెనైల్ జెజె యాక్ట్, 2015లోని సెక్షన్–12 క్రింద క్రమమైన బెయిల్ కోసం లభిస్తున్న పరిహారాన్ని ఉపయోగించుకోవాలని స్పష్టం చేసింది.అది తనకున్న విచక్షణాధికారం ఉపయోగించి ముందస్తు– అరెస్టు బెయిలు మంజూరు చేస్తూ హైకోర్టుకు తన రిట్

అధికార పరిధిలో సరి అయిన విచారణాంశాలలో ముందస్తు బెయిలు మంజూరు చేసే అధికారం ఉందని వ్యాఖ్యానించింది.

20.కమలేశ్ **గుర్జార్ వర్సెస్ ది స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్**(**ఎం.సిఆర్.సి.** నెం.10345/2019, నిర్ణయించినది తేది. 20-03-2019) కేసులో ఇండోర్ లోని మధ్యప్రదేశ్ హైకోర్టు అది గతంలో పొందుపర్చిన నియమాలు వగైరా మరియు ఇతర హైకోర్టులు విధించిన నియమాలు పరిశీలించి జువెనైల్ విషయంలో ముందస్తు బెయిలు విచారణార్హత కలిగినది కాదని, జువెనైల్ జె జె యాక్ట్ 2015లోని సెక్షన్-12 కింద పరిహారాన్ని ఉపయోగించుకోవాలని స్పష్టం చేసింది.కోర్టు స్పష్టంగా పేర్కొన్న మరో అంశం ఏమిటంటే యాక్టులోని సెక్షన్-6(2) లోని నిబంధనలను అన్వయిస్తూ హైకోర్టు గాని సెషన్స్ కోర్టు గాని జువెనైల్ కి ముందస్తు బెయిలు మంజూరు దరఖాస్తు విచారణ చేయడానికి స్వీకరించరాదు మరియు బోర్డుకు ఇచ్చిన అధికారాన్ని హైకోర్టు మరియు సెషన్స్ కోర్టు ఉపయోగించుకోవచ్చు కేవలం వాటి ముందు ప్రొసీడింగ్స్ వచ్చినప్పుడు అప్పీలులో గాని, రివిజనులో గాని లేక అన్యథా గాని సి.ఆర్.పిసి.లోని సెషన్స్-438 మరియు 439 తప్ప.

4. 2016 (2) ఏ ఎల్ టి (సిఆర్ ఎల్.) 81 (ఎపి)
5. ఎంసిఆర్ సి నెం. 10345/2019 నిర్ణయించింది తేదీ.20.03.2019

21.కపిల్ **దుర్గావని వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్(2010 (IV) ఎం.పి.జె.ఆర్.155)** కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు ముందస్తు బెయిలు దరఖాస్తును స్వీకరించే అధికారం జువెనైల్ బోర్డుకి కూడా లేదని తీర్పు వెలువరించింది.అదే విధమైన అభిప్రాయాన్ని ప్రీతం పథక్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఛత్తీస్ ఘడ్ (ఎం.సి.ఆర్.సి. (ఎ) నెం.1104/2014) కేసులో ఛత్తీస్ గడ్ హైకోర్టు వెలిబుచ్చింది.

22.బిర్బల్ **ముండా వర్సెస్ స్టేట్ ఆఫ్ ఝార్ఖండ్**[7] **కేసులో(2019ఎస్.సి.సి** ఆన్ లైన్ 1794) ఝార్ఖండ్ హై కోర్టు జె జె యాక్ట్, 2015లోని నిర్వచనాలు మరియు నిబంధనలు పరిశీలించిన అనంతరం

ముందస్తు బెయిలు విచారణార్హత కలిగినదని తీర్పులో వివరించారు.

23.**ఖురేషీ ఇర్ఫాన్ హసంభాయ్ త్రూ ఖురేషి కాలు భాయ్ హసుభాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్**

**(ఆర్/సి.ఆర్.ఎల్.మిస్** లేనియస్ అప్పీల్ .నెం.6978/2021, నిర్ణ యించిన తేది. 09-06-2021)

కేసులో వినాయక పాండే వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ (ఎం.సిఆర్.సి.22489/2007) కేసులో

**మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రస్తావించిన నియమాన్ని మరియు మద్రాసు హైకోర్టు చేసిన వ్యాఖ్యాలను సహితం**

**ఉదహరిస్తూ, ఇంకా** సదరు కేసుల వాస్తవాలని పరిశీలించిన తర్వాత గుజరాత్ హైకోర్టు అందులోని

జువెనైల్ కు ముందస్తు బెయిలు మంజూరు చేసింది.

24. పైన చెప్పబడిన కారణాల వలన మరియు కె.విగ్నేష్ (2017 ఎస్.సి.సి. ఆన్ లైన్ మాడ్ 28442)

కేసులో మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ పొందు పరచిన నిబంధనలను పూర్తి స్థాయిలో **పరిశీలించిన**

**తర్వాత** కిషన్ కుమార్ (సి.ఆర్.ఆర్.725-2019(ఓ&ఎం), నిర్ణ యించిన తేదీ. 08-01-2020)

కేసులో పంజాబ్ – హర్యానా హైకోర్టు ఇంకా ఖురేషి **ఇర్ఫాన్ హాసన్ భాయ్**

(ఆర్/సి.ఆర్.ఎల్.మిస్.లేనియస్ అప్పీలు .నెం.6978/2021, నిర్ణ యించిన తేది. 09-06-2021)

**కేసులో గుజరాత్ హైకోర్టు ఇచ్చిన** ఉత్తర్వులతో ఈ కోర్టు ఏకీభవించడం లేదు.ఈ కోర్టు కె.విగ్నేష్ (2017

ఎస్.సి.సి. ఆన్ లైన్ మాడ్ 28442) కేసులో మద్రాసు హైకోర్టు డివిజన్ **బెంచ్ ఇచ్చిన తీర్పును**

సమర్థిస్తోంది.ఆ విధంగా, ఈ విషయంలో సి.ఆర్.పిసి. సెక్షన్-438 కింద రిట్ పిటిషనులో జువెనైల్

దాఖలు చేసిన మందస్తు బెయిలు పిటిషన్ సరికాదు. అందుకు ప్రతిగా జె జె యాక్ట్, 2015లో

పొందుపరచిన సెక్షన్-12 ప్రకారం ప్రత్యుపాయాన్ని ఉపయోగించుకోవాలని కోర్టు నిర్ధారించడమైనది.

---

6. 2010 (IV) ఎంపిజెర్ 155
7. 2019 ఎస్. సి. సి ఆన్ లైన్ 1794
8. ఆర్/సి.ఆర్.ఎల్.మిస్.లేనియస్ అప్పీలు .నెం.6978/2021, నిర్ణ యించిన తేది. 09-06-2021

25. ఈ నేపధ్యంలో ప్రస్తుత కేసులోకి వస్తే, ప్రాధమికంగా, పైన ఉదహరించిన పిటిషనర్ పైన *తీవ్రమైన ఆరోపణలు* ఉన్నాయి.

26. పైనుదహరించబడిన కారణాల వలన రిట్ పిటిషన్ కొట్టి వేయడమైనది. అయినా జెజె యాక్ట్ 2015లోని సెక్షన్–12 కింద ప్రత్యామ్నాయ పరిహారం నిమిత్తం పిటిషనరుకు వెసులుబాటు కల్పించడమైనది. కేసు పరిస్థితుల దృష్ట్యా ఖర్చులు గురించి ఉత్తర్వు చేయటం లేదు.

ఫలితంగా, రిట్ పిటిషనుతో పాటు దాఖలు చేసిన వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలిన ఉన్నట్లయితే వాటిని ముగించడమైనది.

**కె. లక్ష్మణ్, న్యాయమూర్తి**

**21 జూన్, 2021**

**గమనిక:** లా రిపోర్టులు గుర్తు పెట్టవలసింది. (ఉత్తర్వుతో) ఎం.జి.ఆర్